వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 14 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




# బోగస్ పింఛన్లకు చెక్!..

## ఫేస్ రికగ్నిషన్ తప్పనిసరి -ప్రభుత్వ కీలక ఆదేశాలు!

**హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోగస్ పింఛన్లపై ఫోకస్ పెట్టింది. వృద్ధులు, అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పింఛన్లు అందేలా చూసేందుకు చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగానే ఇకపై పింఛన్ పొందే ప్రతి ఒక్కరికి ఫేస్ రికగ్నిషన్ తప్పనిసరి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 29నుంచి రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ దారుల ఫేస్ రికగ్నిషన్ నమోదు ప్రక్రియ మొదలుకానుంది. ఇందుకోసం సెర్ప్ సంస్థ, డీఆర్డీవోలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాయి. బ్రాంచ్ పోస్టుమాస్టర్లకు అవసరమైన స్మార్ట్ ఫోన్లు, బయోమెట్రిక్ పరికరాలు పంపిణీ చేయాలని సూచించగా, ఇవి అందుబాటులో లేకపోతే వారి స్వంత ఫోన్ల ద్వారానే యాప్ ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ పద్ధతి పూర్తిగా అమలులోకి వచ్చిన తర్వాత అన్ని పోస్టాఫీసుల్లో 'చేయూత' లబ్దిదారుల వివరాలను బోర్డుపై ప్రదర్శించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది. దీని ద్వారా మృతుల పేర్లపై పింఛన్లు పొందే దుస్థితిని అరికట్టే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

**రాష్ట్రవ్యాప్తంగా 42.96 లక్షల మందికి పింఛన్లు**

ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 42.67 లక్షల మంది పింఛన్ పొందుతున్నారు. వీరి కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.14,628.91 కోట్ల బడ్జెట్ కేటాయించింది. ప్రతినెలా సుమారు రూ.1000 కోట్లకు పైగా ఖర్చవుతోంది. పింఛన్ల పంపిణీలో 53 శాతం (22.72 లక్షలు) పోస్టల్ శాఖ ద్వారా బయోమెట్రిక్ ద్వారా, మిగతా 47 శాతం (19.95 లక్షలు) బ్యాంకుల ద్వారా అందిస్తున్నారు.

వేలిముద్రలతో ఇబ్బందులు – ఫేస్ రికగ్నిషన్ పరిష్కారం?

వృద్ధుల వేలిముద్రలు సరిగ్గా పడకపోవడం వల్ల ప్రతినెలా చాలా మంది పింఛన్ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు కొత్తగా తీసుకువచ్చిన ఫేస్ రికగ్నిషన్ విధానం వల్ల ఈ సమస్యలన్నీ తగ్గే అవకాశం ఉంది. ఒక్కోసారి మరణించిన లబ్దిదారుల పేర్లను తొలగించకపోవడం వల్ల కూడా సమస్యలు ఏర్పడుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది.





**లబ్దిదారుల విభజన ఇలా**

వృద్ధాప్య పింఛన్లు – 15.25 లక్షలు
వితంతువులు – 15.26 లక్షలు
దివ్యాంగులు – 4.92 లక్షలుగీత
కార్మికులు – 63 వేల మంది
చేనేత కార్మికులు– 36 వేల మంది
హెచ్ఐవీ బాధితులు – 35 వేల మంది
డయాలసిస్ రోగులు – 8 వేల మంది
ఫైలేరియా బాధితులు – 18 వేల మంది
బీడీ కార్మికులు – 4.23 లక్షలు
ఒంటరి మహిళలు – 1.41 లక్షలు
బీడీ టేకేదార్లు – 4 వేల మంది
సామాజిక కేటగిరీలకు ఈ విధంగా
బీసీలు – 23.39 లక్షలు
ఎస్సీలు – 6.76 లక్షలు
ఎస్టీలు – 3.47 లక్షలు
మైనార్టీలు – 2.84 లక్షలు
ఓసీలు – 6.21 లక్షలు

మహిళల సంఖ్య 28.05 లక్షలు కాగా, కొత్తగా దాఖలైన దరఖాస్తులు 24.84 లక్షలు ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వం అనుమతి ఇస్తే లబ్దిదారుల మొత్తం సంఖ్య 69 లక్షలకు చేరవచ్చని అంచనా.





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

-మిగతా

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 14 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

## పహల్గామ్ ఉగ్రవాదులు హతం

- కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్
- నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం




శ్రీనగర్,-ప్రజా స్వేచ్ఛ

జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను

-మిగతా 3 లో



## ఏ గుర్తింపు కార్డునైనా ఫోర్జరీ చేస్తారుగా..

- ఈసీకి సుప్రీంకోర్టు ప్రశ్న

న్యూఢిల్లీ

ఓటరు నమోదు కోసం ఆధార్, ఎలక్టర్స్ ఫొటో ఐడెంటిటీ కార్డ్ (ఈపీఐసీ)లను నిర్ణయాత్మక గుర్తింపు రుజువులుగా ఎన్నికల కమిషన్ అనుమతించకపోవడంపై సుప్రీంకోర్టు సోమవారం ప్రశ్నించింది. బీహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈసీని నిలదీసింది. ఆధార్‌ను ఎందుకు గుర్తింపు కార్డుగా పరిగణించడం లేదని, ఏ కార్డునైనా ఫోర్జరీ చేస్తారు కదా అని వ్యాఖ్యానించింది. విచారణ సందర్భంగా ఈసీ న్యాయవాది మాట్లాడుతూ.. దేశ పౌరసత్వానికి ఆధార్ గుర్తింపు కాదన్నారు.రేషన్, ఆధార్ కార్డుల ఫోర్జరీ పెద్ద సమస్యగా మారిందన్నారు. దీనిపై స్పందించిన ధర్మాసనం

-మిగతా 3 లో



## రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

- కార్యకర్తలతో కలిస సమావేశాలు
- జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు పర్యటనలు

హైదరాబాద్,ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడించాయి. పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగి లో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు,

-మిగతా 3 లో




# చలో ఢిల్లీ

## బీసీ రిజర్వేషన్లపై హస్తినలోనే తేల్చుకుందాం

- రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయం
- 200 మంది ప్రజాప్రతినిధులతో రాష్ట్రపతి వద్దకు
- ఆగస్టు 5న పార్లమెంటులో వాయిదా తీర్మానం
- 6న జంతర్‌మంతర్ వద్ద ధర్నా
- అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల ఎత్తివేత
- మున్సిపల్ కార్పొరేషన్లలో మైక్రో బ్రూవరీస్ ఏర్పాటు
- జీవో 33పై ఏజీతో చర్చలు
- నాలుగున్నర గంటల పాటు భేటీ

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలోనే అమీతుమీ తేల్చుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. దీనికోసం 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆగస్టు 5,6,7 తేదీల్లో ఢిల్లీలోనే మకాం వేసి, 42 శాతం బీసీ రిజర్వేషన్లను సాధించుకురావాలని నిర్ణయించారు. సోమవారంనాడిక్కడి డాక్టర్

-మిగతా 3 లో







## ప్రజాస్వామ్యంపై ఎస్ఐఆర్ దాడి

- పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళన
- వాయిదాల పర్వంలో ఉభయ సభలు
- క్రైస్తవులపై హింసాత్మక ఘటనపై చర్చించాలి
- సీపీఐ(ఎం) ఎంపీ వి. శివదాసన్

న్యూఢిల్లీ

బీహార్‌లో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా ఐదో రోజు ప్రతిపక్షాలు గళమెత్తాయి. ఇందులో భాగంగా సోమవారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం, వాయిదా తరువాత పెద్దఎత్తున ఇండియా బ్లాక్ ఎంపీలు నిరసనకు దిగారు. మకరద్వారానికి ఎదురుగా చేపట్టిన ఈ ఆందోళనలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్, సీపీఐ(ఎం) ఎంపీలు అమ్రారామ్, శివదాసన్, జాన్ బ్రిట్టాస్, టీఎంసీ ఎంపీలు డెరిక్ ఓ బ్రెయిన్, సాగరికా ఘోష్, డీఎంకే ఎంపీలు కనిమొళి, ఎ రాజాతో పాటు ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు. బీహార్ ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'సర్-ప్రజాస్వామ్యంపై దాడి' అనే భారీ బ్యానర్, ఎస్ఐఆర్‌ను ఆపాలి అనే ప్లకార్డులను ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై ప్రతిపక్ష ఎంపీలు నిరసించారు. ప్రజల అభిప్రాయం లేకుండా, ఎన్నికల తరువాత ఓటర్లను మత, కుల ప్రాతిపదికన వడపోసే ఈ ప్రయత్నాన్ని ప్రజా స్వామ్యాన్ని నాశనం

-మిగతా 3 లో



## తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జిలు

- వీరి నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ
- న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ


తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురు కొత్త జడ్జిలు రానున్నారు. దేశవ్యాప్తంగా పలు హైకోర్టులకు సోమవారం 19మంది జడ్జీలు, అదనపు జడ్జీలు నియమితులయ్యారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. వీరి నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల

-మిగతా 3 లో

## పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం

### ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

- మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది
- ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
- పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం
- మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం
- లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ,ప్రజా స్వేచ్ఛ

ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని

-మిగతా 3 లో

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం

- పాలన గాలికి.. ప్రగతి కాటికి..



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం అంటూ.. మేజర్ పంచాయతీల వరకే పరిమితమైన మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. గతంలో మద్యం అమ్మకాలపై విమర్శలు చేసిన హస్తం పార్టీ, అధికారం దక్కించుకున్న తర్వాత ఆదాయం

-మిగతా 3 లో

## మోడీ కాదు...రాహుల్ కన్వర్టెడ్

- కులగణన అంతా తప్పుల తడక
- రాబోయే ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేస్తాం
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్




హైదరాబాద్,.ప్రజా స్వేచ్ఛ

మోడీని న్వర్టెడ్ బీసీ అని సీఎం రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు- కేటాయిస్తామన్నారు..

-మిగతా 3 లో

## బీహార్‌లో 65 లక్షల ఓట్లు గల్లంతు

- పత్రాలు సమర్పించిన 91.6 శాతం ఓటర్లు : వెల్లడించిన ఈసీ
- మండిపడుతున్న ప్రతిపక్షం
- సవరణ ప్రక్రియను ఆపాలని డిమాండ్



న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ

అనుకున్నంతా అయింది. ప్రతిపక్షాల ఆరోపణలు వాస్తవమేనని తేలింది. బీహార్‌లో ఓ పథకం ప్రకారం పెద్ద ఎత్తున ఓటర్లను తొలగించేందుకే ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను చేపట్టారంటూ వస్తున్న విమర్శలకు ఊతమిస్తూ ఆ రాష్ట్రంలోని 65 లక్షల మంది ఓటర్ల ఓటు హక్కును తొలగిస్తున్నట్లు ఎన్నికల

-మిగతా 3 లో

# పాకిస్తానే కాళ్ల బేరానికి వచ్చింది..!

### మోడీ, ట్రంప్ మధ్య ఫోన్ కాల్ అబద్ధం..

**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**



పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో లోక్ సభ సమావేశాలు వాడీవేడీగా సాగుతున్నాయి. 'ఆపరేషన్ సిందూర్' పై చర్చకు ప్రతిపక్షం పట్టుపట్టడంతో దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం పక్కా సమాచారంతో వివరణ ఇస్తోంది. విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ ఇదే అంశంపై సోమవారం సభలో చర్చ సందర్భంగా మాట్లాడుతూ.. కాల్పుల విరమణలో అమెరికా జోక్యం లేదని తేల్చి చెప్పారు. అంతేకాదు మీడియాలో వచ్చినట్టు ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఫోన్ సంభాషణ అంతా ఉట్టిదేనని ఆయన స్పష్టం చేశారు.ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణ అంశాలపై విపక్షాలకు వివరణ ఇస్తూ జైశంకర్ పలు అంశాల్ని ప్రస్తావించారు. భారత సైన్యం దాడుల్ని తట్టుకోలేక దాయాది దేశమే కాళ్ల బేరానికి వచ్చిందని జైశంకర్ పేర్కొన్నారు. 'ప్రధాని మోడీ, ట్రంప్‌ల మధ్య ఏప్రిల్ 22 నుంచి జూన్ 17 వరకూ ఎలాంటి ఫోన్ కాల్ సంభాషణ జరగలేదు. అయితే.. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కాల్ చేసి మోడీతో మాట్లాడారు. పాకిస్థాన్ భారీ దాడికి పాల్పడనుందని ఆయన చెప్పగా.. ఒకవేళ అదే జరిగితే మేము అంతకంటే భారీ దాడులతో బదులిస్తామని మోడీ అన్నారు. మే 9, 10వ తేదీన పాక్ సైన్యం క్షిపణిదాడులను భారత సైన్యం సమర్ధంగా తిప్పికొట్టింది' అని జైశంకర్ తెలిపారుఅంతేకాదు కాల్పుల విరమణకు పాక్ సిద్ధంగా ఉందని పలు దేశాలు తమకు సమాచారం అందించాయని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. అయితే.. మంత్రి వ్యాఖ్యలపై విపక్షాలు నిరసన వ్యక్తం చేయగా.. హోమ్ మినిస్టర్ అమిత్ షా కలగజేసుకున్నారు. ప్రతిపక్షాలు మనదేశ విదేశాంగ శాఖ మంత్రినే శంకిస్తున్నాయని.. వాళ్లకు ఇతర దేశాలపై మాత్రం నమ్మకం ఉందని గట్టి కౌంటర్ ఇచ్చారు షా. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. స్వదేశీ క్షిపణులతో పాకిస్తాన్‌లోని పలు ఉగ్ర స్థావరాలను రెప్పపాటులోనే నేలమట్టం చేసింది ఆర్మీ.

# జనాభాను పెంచేందుకు చైనా నిర్ణయం

### ఒక్కో బిడ్డకు ఏటా 43 వేలు..



**బీజింగ్- ప్రజా స్వేచ్ఛ**

ప్రపంచంలో జనాభా పరంగా రెండో స్థానంలో ఉన్న చైనా.. జనాభాను మరింత పెంచడానికి కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. పిల్లల సంరక్షణ కోసం తల్లిదండ్రుల ఖాతాలలోకి ఒక్కో బిడ్డకు ఏడాదికి 500 డాలర్ల (సుమారు రూ.43వేలు) నగదు బదిలీ చేసేందుకు ప్రణాళికలు రచించింది. పిల్లలకు మూడేండ్ల వయసు వచ్చే వరకు ఈ పథకాన్ని వర్తింపచేయనున్నట్టు చైనా ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు చైనా మంత్రివర్గం పరిశీలిస్తున్నదని ప్రభుత్వ మీడియా సంస్థ సీసీటీవీ కథనం ప్రసారం చేసింది. పిల్లల పెంపకంలో భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్టు పేర్కొంది.నిరుడు చైనాలో 90 లక్షల 54 వేల మంది జన్మించారు. ఈ సంఖ్య 2016లో జననాల్లో కేవలం సగమే మాత్రమే. చైనా ప్రభుత్వం 30 ఏండ్ల పాటు ఒకరే సంతానం ఉండాలన్న విధానాన్ని అమలు చేసి 2016లో రద్దు చేసింది. చాలా మంది పెండ్లిళ్లు చేసుకోవడం లేదని, పిల్లలను కనేందుకు కూడా ఆసక్తి చూపడం లేదని, పెరుగుతున్న ఆర్థిక భారమే ఇందుకు కారణమని చైనా సర్కారు గుర్తించింది. ఈ క్రమంలో జనాభా పెంచేందుకు ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నది.

# బీహార్‌లో కుక్కకు నివాస ధృవీకరణ పత్రం..

### -బీజేపీకి అది ఓటు వేస్తుందని విపక్షాల విమర్శ


**పాట్నా -ప్రజా స్వేచ్ఛ**




త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న బీహార్‌లో ఇప్పటికే ఓటర్ల జాబితా సవరణపై వివాదం నెలకొన్నది. రాష్ట్ర గుర్తింపు రిజిస్ట్రీ (ఎస్ఐఆర్)లో పౌరుల రికార్డుల అప్‌డేట్ కసరత్తు జరుగుతున్నది. ఈ తరుణంలో ఒక కుక్కకు నివాస ధృవీకరణ పత్రం జారీ అయ్యింది. దీంతో ఆ కుక్క బీజేపీకి ఓటు వేస్తుందని విపక్షాలు విమర్శించాయి. రాజధాని పాట్నా సమీపంలోని మసౌర్హి పట్టణంలోని ప్రజా సేవల హక్కు (ఆర్టీపీఎస్) పోర్టల్‌లో 'డాగ్ బాబు' పేరుతో రెసిడెంట్ సర్టిఫికెట్‌ను అధికారులు జారీ చేశారు. ఇందులో తండ్రి పేరు 'కుట్ట బాబు' అని, తల్లి పేరు 'కుట్టియా దేవి' అని ఉన్నది. కౌలిచాక్, వార్డ్ నంబర్ 15, నగర్ పరిషత్ మసౌర్హిని చిరునామాగా పేర్కొన్నారు. దరఖాస్తుదారుడి ఫొటో స్థానంలో కుక్క బొమ్మ ఉన్నది. రెవెన్యూ అధికారి మురారి చౌహాన్ డిజిటల్ సంతకంతో జూలై 24న ఈ నివాస ధృవీకరణ పత్రం జారీ అయ్యింది.కాగా, 'కుక్క బాబు'కు జారీ చేసిన ఈ రెసిడెంట్ సర్టిఫికెట్ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో బీహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఆ కుక్క ప్రత్యక్షమై బీజేపీకి ఓటు వేస్తుందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. 'బహుశా వారు 'డాగ్ బాబు'ను అభ్యర్థిగా కూడా చేస్తారేమో. బీజేపీ కార్యకర్తలందరూ ఆయనకు ఓటు వేస్తారు. ఇది ఎన్నికల వ్యవస్థను బీజేపీ నగ్నంగా తారుమారు చేయడం, ఏECISVEEP ద్వారా క్రిమినల్ సిండికేట్‌గా పనిచేస్తున్న నేరస్థుల పని ఇది. కోర్టులు పక్కదారి పట్టాయి. ప్రజాస్వామ్య మారణహోమాన్ని నిశ్శబ్దంతో ఆశీర్వదిస్తున్నాయి' మండిపడింది.ఆధార్, రేషన్ కార్డులు నకిలీవి అని పిలుస్తున్నప్పుడు, ఓట్ల సవరణ కోసం పరిగణించే సర్టిఫికేట్ ఇదేనని స్వరాజ్ ఇండియా సభ్యుడు యోగేంద్ర యాదవ్ ఎద్దేవా చేశారు.మరోవైపు అధికారులు దీనిపై స్పందించారు. ఈ విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే ఆ సర్టిఫికెట్‌ను రద్దు చేసినట్లు తెలిపారు. దరఖాస్తుదారుడు, కంప్యూటర్ ఆపరేటర్, సర్టిఫికేట్ జారీ చేసిన అధికారిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ సంఘటనపై సమగ్రంగా దర్యాప్తు జరుపుతామని, దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

# పుతిన్‌కు పది రోజులే గడువు..

### మాట వినకుంటే ఆంక్షలకు బలి కావాల్సిందే..!




**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**

తనను తాను శాంతి దూతగా ప్రకటించుకుంటున్న డొనాల్డ్ ట్రంప్ మరోసారి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పై మండిపడ్డారు. ఉక్రెయిన్‌తో శాంతి ఒప్పందం చేసుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా పుతిన్ తీరు మారకపోవడంతో కఠిన చర్యలకు సిద్ధమవుతున్నట్టు ఆయన తెలిపారు. శాంతి ఒప్పందానికి 50 రోజుల గడువు ఇచ్చిన ట్రంప్ తాజాగా 12 రోజుల డెడ్‌లైన్ విధిస్తున్నట్టు పేర్కొన్నారు.పుతిన్ తీరుతో తీవ్ర నిరాశ చెందాను. ఆయన చాలా అందంగా మాట్లాడతారు. కానీ, రాత్రి పూట మాత్రం జనాలపై బాంబులతో దాడికి దిగుతారు. అందుకే.. ఇంతకుముందు ఆయనకు ఇచ్చిన 50 రోజుల గడువును కుదిస్తున్నా. వచ్చే 10 లేదా 12 రోజుల్లో పుతిన్ రాజీకి రావాలి. లేదంటే సెకండరీ ఆంక్షల్ని ఎదుర్కోక తప్పదు. వంద శాతం చెబుతున్నా ఈ నిర్ణయంలో ఎటువంటి మార్పు ఉండదు. ఈ విషయాన్ని నేను ఈ రోజు రాత్రి లేదా రేపు అధికారిక ప్రకటనతో వెల్లడిస్తాను' అని ట్రంప్ రష్యా అధ్యక్షుడిని హెచ్చరించారని బీబీసీ కథనం పేర్కొంది.రెండోసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ రష్యా -ఉక్రెయిన్‌ల మధ్య సయోధ్య కోసం గట్టిగానే కష్టపడుతున్నారు. ఇరుదేశాల అధ్యక్షులను విడివిడిగా వైట్‌హౌస్‌కు రప్పించి మాట్లాడిన ఆయన సఫలీకృతం కాలేకపోయారు. జెలెన్‌స్కీ వెనక్కి తగ్గాలనుకున్నా.. పుతిన్ ససేమిరా అంటున్న వేళ ఆంక్షల మంత్రతో రష్యాను ఒప్పించాలని ట్రంప్ విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఆ దేశంతో చమురు ఒప్పందం చేసుకొనే దేశాలపై టారీఫ్స్ విధిస్తామని.. తద్వారా రష్యాను దెబ్బకొట్టాలని ట్రంప్ భావిస్తున్నారు. అయితే.. ఆయన అస్త్రం ఏమేరకు ఫలితాన్నిస్తోందో చూడాలి.

# మాల్దీవుల అధ్యక్షుడిని కౌగిలించుకునే ముందు మతం అడిగారా?'..

### ప్రధాని మోదీపై మమతా బెనర్జీ ఫైర్




**కోల్‌కతా -ప్రజా స్వేచ్ఛ**

పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రధాని మోదీపై మండిపడ్డారు. మాల్దీవుల అధ్యక్షుడిని కౌగిలించుకునే ముందు ఆయన మతం ఏమిటని మీరు అడిగారా? అని ప్రశ్నించారు. మాల్దీవులకు రూ.4,850 కోట్ల ప్యాకేజీని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం బెంగాల్‌కు నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. సోమవారం బిర్భూమ్ జిల్లాలోని బోల్పూర్‌లో చేపట్టిన భాషా ఉద్యమాన్ని మమతా బెనర్జీ ప్రారంభించారు. తన జీవితాన్ని వదులుకుంటాను కానీ తన భాషను ఎవరూ లాక్కోనివ్వబోనని అన్నారు.కాగా, ఈ సందర్భంగా ప్రధాని మోదీపై మమతా బెనర్జీ మండిపడ్డారు. 'మీరు అరబ్ దేశాలకు వెళ్లి షేక్‌లను కౌగిలించుకున్నప్పుడు, వారు హిందువులా లేదా ముస్లింలా అని అడుగుతారా?' అని ప్రశ్నించారు. మోదీ మాల్దీవుల పర్యటనను కూడా ఆమె తీవ్రంగా విమర్శించారు. 'బెంగాల్‌కు రావాల్సిన బకాయిలు ఇవ్వని మీరు, మాల్దీవుల అధ్యక్షుడ్ని కౌగిలించుకుని 5,000 కోట్లు విరాళంగా ఇచ్చినప్పుడు ఆయన మతం ఏమిటని మీరు అడిగారా?' అని దుయ్యబట్టారు.మరోవైపు భాష ఆధారంగా విభజనను తాను కోరుకోవడం లేదని మమతా బెనర్జీ తెలిపారు. బెంగాలీ వలసదారులపై దాడులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసినట్లు చెప్పారు. ఎన్ఆర్సీ, నిర్బంధ శిబిరాలను బెంగాల్‌లో అనుమతించబోనని స్పష్టం చేశారు.

# ఈయూ-అమెరికా మధ్య కుదిరిన బిగ్ ట్రేడ్ డీల్

**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**




గ్రరాజ్యం అమెరికా, యూరోపియన్ యూనియన్ (27 సభ్య దేశాలు) మధ్య భారీ వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ విషయాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. ఈయూతో భారీ వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు.స్కాట్‌లాండ్‌లోని తన గోల్ఫ్ రిసార్ట్‌లో ఈయూ ప్రెసిడెంట్ అర్సులా వాన్ డెర్ లెయన్ తో ట్రంప్ చర్చలు జరిపారు. ఈ భేటీలో వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఈయూ నుంచి అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపై కనీస సుంకాన్ని 15 శాతంగా నిర్ణయించామని తెలిపారు. అమెరికాలో 600బిలియన్ల డాలర్ల అదనపు పెట్టుబడులు, 750 బిలియన్ల విలువైన కొనుగోళ్లకు ఐరోపా యూనియన్ హామీ ఇచ్చిందని ప్రకటించారు. ఇది ఇరుదేశాలూ లబ్ధి చేకూర్చే ఒప్పందం అని, గతంలో ఎన్నడూ చూడని భారీ వాణిజ్య ఒప్పందమని ట్రంప్ పేర్కొన్నారు. ఈయూ అధ్యక్షురాలు ఉర్సులా కూడా అమెరికాతో మంచి ఒప్పందం కుదిరినట్టు చెప్పారు. అమెరికా నుంచి ఎల్ఎన్‌జీ, చమురు, అణు ఇంధనాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. రాబోయే మూడేళ్లల్లో ఈ కొనుగోళ్లు ఉంటాయని చెప్పారు. రష్యా ఇంధనాల నుంచి ఇతర వనరులపై మళ్లే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

# ఉచితంగా ఇస్తే ప్రజలకు వాటి విలువ తెలీదు!

### కేంద్ర మంత్రి నితిన్‌గడరీ

**ముంబై, ప్రజా స్వేచ్ఛ**



ప్రజలకు ఉచితంగా ఇస్తే వాటి విలువ తెలియదని.. విద్య, శిక్షణ వంటి వాటికి ఫీజులు తీసుకోవడం అవసరమని కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ పేర్కొన్నారు. అన్నీ ఉచితంగా కావాలని ప్రజలు కోరుకుంటారని, కానీ ఉచితంగా ఏమీ ఇవ్వకూడదని, ప్రభుత్వ పథకాలు, సేవలలో ఉచితాల సంస్కృతిని ప్రోత్సహించడం వల్ల వాటి విలువ తగ్గుతుందన్నారు.స్వయం సమృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయం ఒక వ్యసనం లాంటిదని, ఆ వ్యసనంలో కూరుకుపోయినప్పుడు మనిషి ఆలోచనా శక్తిని కోల్పోతాడని అన్నారు. అధికారం, సంపద, అందం- ఇవన్నీ శాశ్వతం కావు, క్షణికమైనవని అన్నారు. మంచి రోజుల్లో పొగిడేవారు ఎకువ మంది ఉంటారని, కానీ కష్టకాలంలో పలకరించేవారు కూడా ఉండరని పేర్కొన్నారు.

# చైనాలో భారీ వర్షాలు.

### నలుగురు మృతి

**హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**

చైనాలో భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. సోమవారం ఉత్తర చైనాలోని హెబీ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిపడడం వల్ల నలుగురు మృతి చెందారు. 8 మంది గల్లంతయ్యారని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. దీంతో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. అలాగే చైనాలో చెంగ్డే నగరంలో కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. కాగా, హెబీలో శనివారం రికార్డుస్థాయిలో వర్షం కురిసింది. తాజాగా సోమవారం కొండచరియలు విరిగిపడిన సంఘటనా స్థలాన్ని పరిశీలించడానికి బృందాన్ని పంపినట్లు జాతీయ అత్యవసర నిర్వహణ విభాగం వెల్లడించింది.

# గబ్బిలాలను చంపి.. కోడిమాంసంగా అమ్మకం.

### తమిళనాడులో ఇద్దరి అరెస్టు

**చెన్నై ప్రజా స్వేచ్ఛ**



గబ్బిలాలను వేటాడి, వాటితో వంటకాన్ని తయారుచేసి, కోడిమాంసంగా అమ్ముతున్న ఒక ముఠా తమిళనాడులో పట్టుబడింది. ఇందుకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను తమిళనాడు సేలం జిల్లాలో అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.వేటాడిన గబ్బిలాలతో వంటకాన్ని తయారుచేసి, కోడిమాంసంగా చెబుతూ ఒమాల్‌పూర్‌కు దగ్గర్లో దానిషపెట్టాయ్ వద్ద ఇతరులకు దానిని అమ్ముతున్నారని అధికారుల దర్యాప్తులో తేలింది. తోప్పూర్ రామస్వామి అటవీ పరిధిలో అనేకమార్లు తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించటంతో అటవీ శాఖ సెర్చ్ ఆపరేషన్ చేసి నిందితులను పట్టుకుంది.

# చలో ఢిల్లీ

(మొదటి తరువాయి)

బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు నాలుగున్నర గంటలపాటు పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లపైనే చర్చ జరిగింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదంలో కేంద్ర ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ ఆగస్టు 5వ తేదీ పార్టీ ఎంపీల ద్వారా పార్లమెంటులో వాయిదా తీర్మానం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆగస్టు 6వ తేదీ రాష్ట్రంలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులందరితో కలిసి జంతర్‌మంతర్ వద్ద 'చలో ఢిల్లీ' ధర్నాను నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 7వ తేదీ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో దాదాపు 200 మంది ప్రజాప్రతినిధులతో రాష్ట్రపతిని కలిసి, పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లుల్ని ఆమోదించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించారు. పంచాయతీ రాజ్‌చట్టం-2018లో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు పంపిన ముసాయిదా ఆర్డినెన్స్‌ను న్యాయ పరిశీలన కోసం ఆయన రాష్ట్రపతికి పంపిన విషయం తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమలు కావాలంటే కీలకమైన ఈ బిల్లు ఆమోదం తప్పనిసరి. అందువల్ల దీనిపై నేరుగా రాష్ట్రపతినే కలిసి, విన్నవించాలని నిర్ణయించారు.

**చెక్‌పోస్టులు ఎత్తివేత**

రాష్ట్రంలో రవాణాశాఖకు చెందిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల్ని ఎత్తివేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. జాతీయ రహదారులపై రవాణాకు ఇబ్బంది లేకుండా రాష్ట్ర సరిహద్దుల్లోని మొత్తం 15 చెక్ పోస్టులు ఎత్తివేస్తారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం వీటిని తొలగించాలని రాష్ట్రాలకు సూచించింది. అయితే ఈ చెక్ పోస్టుల్ని రవాణాశాఖ సిబ్బందితో కాకుండా వాహన్, అడ్వాన్స్‌డ్ సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేయాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, కోర్ తెలంగాణ అర్బన్ సిటీ ఏరియాల్లో మైక్రో బ్రూవరీస్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు మైక్రో బ్రూవరీస్ చట్టానికి పలు సవరణలు చేయాలని నిర్ణయించారు. మెడికల్ సీట్లకు సంబంధించిన జీవో 33పై కూడా మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఎట్టిపరిస్థితుల్లోనూ తెలంగాణ విద్యార్థులకే మెడికల్ సీట్లు వచ్చేలా సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాలని మంత్రులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. దీనికోసం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా నేతృత్వంలో అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డితో మాట్లాడి, సుప్రీంలో వాదనల కోసం సమర్థులైన న్యాయవాదుల్ని నియమించుకోవాలని సూచించారు. సమావేశం అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ మీడియాకు వివరించారు.

# పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం

(మొదటి తరువాయి)

రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకం గా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు. మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయీ ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయీ లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయీ చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయీ తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

## మోడీ కాదు...రాహుల్ కన్వర్టెడ్

(మొదటి తరువాయి)

కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు- కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు- కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడతామని ఆయన వ్యాఖ్యానించారు.

## బీహార్‌లో 65లక్షల ఓట్లు గల్లంతు

(మొదటి తరువాయి)

కమిషన్ ప్రకటించింది. గడువు ముగిసే సమయానికి 91.6 శాతం మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించారని తెలిపింది. రాష్ట్రంలో 7.8 కోట్ల మంది ఓటర్లు ఉండగా వారిలో 7.2 కోట్ల మంది అవసరమైన పత్రాలు అందజేశారని చెప్పింది. దీంతో జూలై జాబితాలలో పేరున్న 65 లక్షల మంది ఓటర్లను ఆగస్ట్ 1న ప్రచురించే ముసాయిదా జాబితాల నుంచి తొలగిస్తామని స్పష్టం చేసింది. 2.8 శాతం ఓటర్లు (22 లక్షలు) చనిపోయారని, 4.5 శాతం ఓటర్లు (26 లక్షలు) శాశ్వతంగా వెళ్లిపోయారని, 0.8 శాతం ఓటర్ల (ఏడు లక్షలు) పేర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉన్నదని తెలియజేసింది.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం

(మొదటి తరువాయి)



కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్నదని ధ్వజమెత్తారు. నాగు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునేందుకు కుట్ర పన్నుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నాడు కేసీఆర్ పాలనలో పల్లె, పల్లెకు ప్రగతి రథచక్రాలు. ప్రతి చేనుకు నీళ్లు.. ప్రతి చేతికి పని. ఇంటింటికి తాగునీళ్లు.. ఆడబిడ్డలకు తప్పిన ఇబ్బందులు. నాడు ప్రగతిబాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని నిందలు. నేడు పల్లె, పల్లెలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునే కుట్ర. అన్ని రంగాలలో తెలంగాణ ప్రగతిని దెబ్బతీసి .. ఇప్పుడు తీరిగ్గా ఆదాయం కోసం మద్యం అమ్మకాలను నమ్ముకున్న అసమర్థ కాంగ్రెస్ సర్కార్. ఏడాది క్రితం సగటున ఒక వ్యక్తి మద్యం కోసం చేసే ఖర్చు రూ.897. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సగటున ఒక వ్యక్తి మద్యం మీద చేస్తున్న ఖర్చు రూ.1623కు పెరిగింది. లైసెన్స్ గడువు మూడేళ్లకు పెంచి, ధరఖాస్తు ధర రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయం. నాడు మద్యం అమ్మకాలపై విమర్శలు, నేడు అధికారం దక్కించుకుని ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్న కాంగ్రెస్ సర్కార్. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం. పాలన గాలికి.. ప్రగతి కాటికి' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## పహల్గామ్ ఉగ్రవాదులు హతం

(మొదటి తరువాయి)

చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు- సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ - లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టు-పెట్టినట్లు- తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు- నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు- ప్రాథమికంగా నిర్ధరించారు

## ఏ గుర్తింపు కార్డునైనా ఫోర్జరీ చేస్తారుగా..

(మొదటి తరువాయి)

పై వ్యాఖ్యలు చేసింది. ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఈసీ జారీచేసిన ఐడీ కార్డును ప్రాథమిక పత్రాలుగా పరిగణనలోకి తీసుకోవాలని ఈసీకి సూచించింది. ఓ వ్యక్తిని ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తే, ఆ వ్యక్తి చేయాల్సింది, ఈసీ చేసేదేమిటో తెలిపే టైమ్ షెడ్యూలును సమర్పించాలని ఈసీని ఆదేశించింది.

## రాష్ట్రంలో మీనాక్షిపాదయాత్రలు

(మొదటి తరువాయి)

కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు. ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు- కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటు-ంది. ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.

## ప్రజాస్వామ్యంపై ఎస్ఐఆర్ దాడి

(మొదటి తరువాయి)

చేసే కుట్రగా ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. ఓటర్లను తొలగించడం కాదు వారి గొంతుకను వినడమే ప్రభుత్వాల బాధ్యత అని కేంద్ర ప్రభుత్వానికి హితవు పలికారు. బీహార్ ఎన్నికలకు ముందు కుట్ర పూరితంగా ఎస్ఐఆర్‌ను తీసుకువచ్చారని విమర్శించారు.

## తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జిలు

(మొదటి తరువాయి)



చేసింది. కాగా, 19 మందిలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమించారు. గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్ లు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు. తెలంగాణతోపాటు- మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు జడ్జీలు, నలుగురు అదనపు జడ్జీలు.. ఇక, అస్సాం హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమితులయ్యారు.

## సంపాదకీయం

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం

వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్దమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి.

# బారాబంకీ ఆలయంలో తొక్కిసలాట..



**లక్నో -ప్రజా స్వేచ్ఛ**

హరిద్వార్ మానసాదేవి ఆలయంలో తొక్కిసలాట ఘటన మరువకముందే, మరో ఘటన ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీలో చోటుచేసుకుంది. సోమవారం ఇక్కడి ఆసనేశ్వర్ మహదేవ్ ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ఇద్దరు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. మరో 29 మందికి తీవ్ర గాయాలయ్యాయి.తెల్లవారుజామున గర్భగుడిలో జలాభిషేకం జరుగుతుండగా తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్నది. భక్తుల్లో కొంతమందికి విద్యుత్ షాక్ తగిలిందని, దీంతో అందరూ హాహాకారాలు చేస్తూ పరుగెత్తడంతో తొక్కిసలాటకు దారి తీసిందని స్థానికులు కొంతమంది చెప్పారు.

# ఉత్తరప్రదేశ్ లాంగెస్ట్ సీఎంగా యోగీ ఆదిత్యనాథ్‌కు గుర్తింపు



**న్యూఢీల్లి-ప్రజా స్వేచ్ఛ**

ఉత్తరప్రదేశ్ కు వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా యోగీ ఆదిత్యనాథ్ గుర్తింపు పొందారు. యూపీకి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఇప్పటివరకు మాజీ సీఎం గోవింద్ వల్లభ్ పంత్ ఉన్నారు. ఇప్పుడు ఆయన రికార్డును యోగీ ఆదిత్యనాథ్ బద్దలుకొట్టారు.గోవింద్ వల్లభ్ పంత్ వరుసగా 8 సంవత్సరాల 127 రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగి, రాష్ట్రానికి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. సోమవారంతో కలిపి యోగీ ఆదిత్యనాథ్ వరుసగా 8 సంవత్సరాల 4 నెలల 10 రోజులు యూపీ సీఎంగా కొనసాగారు. దాంతో గోవింద్ వల్లభ్ పంత్ రికార్డు బద్దలైంది. ఈ విషయాన్ని యూపీ సీఎంవో వెల్లడించింది.

# గాజాపై దాడుల్లో 55మంది మృతి

- రేషన్ కేంద్రాల వద్ద కాల్పుల్లో 17మంది హతం
- స్వల్పంగా ఆంక్షలు సడలించిన ఇజ్రాయిల్
- సముద్రంలో నీటి బిందువంతన్న ఐక్యరాజ్య సమితి



**దేర్ అల్ బాలాహ్ -ప్రజా స్వేచ్ఛ**

గాజాలో అన్నార్తుల ఆకలి కేకలపై ఇజ్రాయిల్ కర్కశంగా వ్యవహరిస్తూ జరుపుతున్న దాడుల్లో తాజాగా సోమవారం 55మంది పాలస్తీనియన్లు మరణించారని స్థానిక ఆరోగ్య శాఖాధికారులు తెలిపారు. వీరిలో ఆహార కేంద్రాల వద్ద జరిగిన కాల్పుల్లో మరణించినవారు 17మంది కాగా అనేకమంది గాయపడ్డారు.

గాజాలో మానవతా సంక్షోభం దుర్భరంగా మారిన నేపథ్యంలో, ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో ఇజ్రాయిల్ ఆహార సాయంపై అమలవుతున్న ఆంక్షలను ఆదివారం కొద్దిగా సడలించింది. ఆహార సరఫరా మెరుగవడానికి గానూ గాజా నగరం, దేర్ అల్ బాలాహ్, మౌవసి ప్రాంతాల్లో రోజుకు 10గంటల పాటు మిలటరీ ఆపరేషన్లకు విరామం ఇవ్వనున్నట్లు ఇజ్రాయిల్ ఆదివారం ప్రకటించింది. తదుపరి సమాచారం ఇచ్చేవరకు ఇది అమలవుతుందని తెలిపింది. సాయం అందేందుకు సురక్షితమైన మార్గాలను కూడా కొన్నింటిని నిర్దేశించింది. మానవతా సాయం అందేందుకు తీసుకుంటున్న కొత్త చర్యలతో పాటూ తమ మిలటరీ ఆపరేషన్లు కొనసాగుతాయని ప్రకటించింది. అయితే తాజా దాడుల గురించి మిలటరీ వెంటనే ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఉదయం 10గంటల నుండి రాత్రి 8గంటలవరకు కాల్పులకు విరామం వుంటుందని ప్రకటించింది.

**సముద్రంలో నీటి బిందువంత !**


అయితే పాలస్తీనా భూభాగంలో రోజు రోజుకు ఉధృత మవుతున్న దుర్భిక్షాన్ని ఎదుర్కొనేందుకు ఇజ్రాయిల్ ప్రకటించిన ఈ కాస్త చర్యలు సరిపోవని సహాయక సంస్థలు వ్యాఖ్యానించాయి. 'ఇజ్రాయిల్ తీసుకున్న చర్యలు సముద్రంలో నీటి బొట్టంత' అని ఐక్యరాజ్య సమితి మానవతా విభాగ చీఫ్ విమర్శించారు. ప్రాణాధార మందులు, అత్యవసరాలైన ఉత్పత్తుల సరఫరాపై తీవ్ర ఆంక్షలు అమలవుతుండగా, ఆహారం అందేందుకు అంటూ ఇజ్రాయిల్ సడలించిన ఆంక్షలు ఏ మాత్రమూ లెక్కలోకి రావని అన్నారు.

**ఆహార కేంద్రాల వద్ద కాల్పుల్లో 17మంది మృతి**

గాజాలో ఆహారం అందించే కేంద్రాల వద్ద వేచివున్న పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ బలగాలు జరిపిన కాల్పుల్లో 17మంది మరణించారు. అనేకమంది గాయపడ్డారు. వీరిలో రాఫా నగరానికి ఉత్తరాన మోరాగ్ కారిడార్‌కు సమీపంలో జరిగిన దాడిలో మృతి చెందిన ఐదుగురు కూడా వున్నారు. దీంతో మొత్తంగా మరణించినవారి సంఖ్య 55కి చేరింది. 80మందికి పైగా గాయపడ్డారు. తీవ్ర పోషకాహారం లోపంతో ఆదివారం మరో 14మంది పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో ఒక చిన్నారి కూడా వుంది. పాలస్తీనియన్ల సాగుభూములపై, ఆలీవ్ చెట్లపై ఇజ్రాయిల్ బలగాలు విరుచుకుపడ్డాయి. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని జెనిన్ నగరానికి సమీపంలో ఈ దాడులు చోటు చేసుకున్నాయి.

# స్క్రాప్‌తో విమానం తయారీ..

## బంగ్లాదేశ్ యువకుడి అద్భుత ఆవిష్కరణ



**ఢాకా -ప్రజా స్వేచ్ఛ**

తుక్కుతో విమానం తయారుచేసిన ఓ బంగ్లాదేశ్ యువకుడు దాన్ని విజయవంతంగా గాల్లో నడిపి అందరినీ అబ్బురపరిచాడు. ఈ విమానానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఎలాంటి అనుభవం లేని వ్యక్తి పూర్తిగా పట్టుదల, సృజనాత్మకత సాయంతో సాధించిన ఈ విజయం నెటిజన్లను ఆశ్చర్యపోయేలా, అవాక్కయ్యేలా చేస్తున్నది. ఏవియేషన్ వీడియోస్ అనే ఫేస్‌బుక్ పేజీలో ఈ విమానం టేకాఫ్ వీడియోను పంచుకుంటూ ఇలా రాశారు.. 'మాణిక్‌గంజ్‌కు చెందిన 28 ఏండ్ల బంగ్లాదేశీ సృజనకారుడు జుల్హాస్ మొల్లా తేలికపాటి విమానాన్ని విజయవంతంగా నిర్మించి నడిపాడు.వైమానిక శాస్త్రంలో ఎలాంటి శిక్షణ లేకపోయినా, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా మూడేండ్ల పాటు పరిశోధించి, ఒక సంవత్సర కాలంలో ఈ విమానాన్ని నిర్మించాడు. ఇందుకోసం 8 లక్షల టాకాలు(రూ. 5. 66 లక్షలు) ఖర్చు చేశాడు'. ఈ విమానం బరువు సుమారు 100 కిలోలని, గంటకు 70 కి.మీ వేగంతో ప్రయాణిస్తుందని ఆ పేజీలో పేర్కొన్నారు. ప్రతి 20-30 కి.మీలకు ఒక లీటర్ ఇంధనాన్ని ఈ విమానం ఉపయోగిస్తుంది. పంప్ ఇంజిన్లు, అల్యూమినియం, స్టెయిన్‌లెస్ స్టీల్‌తో ఈ విమానాన్ని నిర్మించారు.

# సీజ్‌ఫైర్‌పై థాయ్‌లాండ్-కాంబోడియా మధ్య చర్చలు సఫలం



**హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**

సరిహద్దుల వివాదంతో థాయ్‌లాండ్-కాంబోడియా దేశాల యుద్ధం నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా 5 రోజుల తర్వాత ఆ రెండు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందంతో యుద్ధానికి ముగింపు పలికాయి.ఎలాంటి షరతులు లేకుండా కాల్పుల విరమణ చేయాలని రెండు దేశాలు నిర్ణయం తీసుకున్నాయి. మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, అధ్యక్షుడిగా, సీజ్‌ఫైర్ చర్చలకు మధ్యవర్తిత్వం వహించాలని UNO ప్రతిపాదించగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఇరు దేశాల నాయకులతో మాట్లాడి కాల్పుల విరమణ చేయాలని కోరారు. దీంతో కాంబోడియా ప్రధాని హున్ మనెట్, థాయ్‌లాండ్ యాక్టింగ్ ప్రధాని ఫుమ్తామ్ వీచయాచై మలేసియాలోని పుత్రజయలో నేడు చర్చలు జరపడానికి అంగీకరించారు. ఈ చర్చలు సఫలం అయ్యి నిబంధనలు లేని తక్షణ సీజ్‌ఫైర్ అమలులోకి వచ్చినట్లు కాంబోడియా, థాయ్‌లాండ్, మలేసియా నాయకులు ఓ ప్రకటన జారీ చేసారు. థాయ్‌లాండ్ - కాంబోడియా సరిహద్దుల్లోని ఖ్మెర్-హిందూ ఆలయం విషయంలో తలెత్తిన వివాదం కారణంగా జులై 24న ప్రారంభం అయిన సైనిక దాడులు నాలుగు రోజుల పాటు కొనసాగాయి. ఈ దాడుల్లో ఇరు దేశాలలో కనీసం 35 మంది మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు. 2,00,000 మందికి పైగా సురక్షిత ప్రాంతాలకు తరలించబడ్డారు.

## పలు సమస్యలపై జోనల్ కమీషనర్ కు వినతి




ప్రజా స్వేచ్ఛ
శేరిలింగంపల్లి ప్రతినిధి



పలు సమస్యలపై జోనల్ కమిషనర్ తో చర్చించిన,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే తో కలిసి చర్చించారు,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్, కిరణ్,సంగమేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఎంపీలను విస్మరించడం తగదు

డివిజన్ అధ్యక్షులు మోహన్



ప్రజా స్వేచ్ఛ భైంసా ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అతి తక్కువ ధరకే ప్రథమ చికిత్సలు నిర్వహిస్తున్న ఆర్ఎంపి పిఎంపీలను ప్రభుత్వం విస్మరించడం తగదని భైంసా డివిజన్ ఆర్ఎంపీ అసోసియేషన్ భైంసా అధ్యక్షులు మోహన్ అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు శిక్షణను అందించి గుర్తింపు నివ్వాలని విజ్ఞప్తి చేశారు, ప్రథమ చికిత్స కేంద్రాల తనిఖీలు సైతం నిలిపివేయాలని ఈ సందర్భంగా అన్నారు, ఆర్ఎంపీల ఐక్యతను తక్కువ అంచనా వేయరాదని తెలిపారు, ప్రభుత్వం ఆర్ఎంపీ లపై ఇలాగే కక్ష సాధింపు చర్యలు చేపడితే రాబోయే రోజుల్లో శిక్షణ ఉపాధి కోసం ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు

## విజయవంతంగా విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర

ప్రజా స్వేచ్ఛ
పటాన్ చేరు ప్రతినిధి



విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ చైతన్య యాత్ర పేరుతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం దగ్గర నుండి మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం , కందిమల్లాయపల్లె , ఆంధ్ర ప్రదేశ్ వరకు 450 కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతంగా జరిగింది,ఈ పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర శివకుమార స్వాములవారు, తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనా చారి హైదరాబాద్ ఏసిపి కె కిరణ్ కుమార్ బాపట్ల జిల్లా బిజెపి అధ్యక్షులు కొండముది బంగారు బాబు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాధం మధుచారి పాల్గొనటం జరిగింది, ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ విశ్వకర్మలు అందరం ఐకమత్యంగా ఉండాలని, మన ఐక్యతే మనకు బలమని, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ అధ్యక్షుడు పుష్పగిరి ని మరియు పాదయాత్ర చేసిన వారి బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపి, ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎందరో విశ్వకర్మలు పాల్గొనడం జరిగింది.

## క్లబ్ ఆస్తులను అమ్ముకున్నా వారిపై కేసు నమోదు

మెట్ పల్లి ప్రజా స్వేచ్ఛ

మెట్ పల్లి పట్టణంలోని ప్రజలందరికి సంబందిన క్లబ్ ను ఎవరికీ తెలియకుండా క్లబ్ యొక్క ఆస్తులను మరియు భూములను విక్రయించి ప్రజలను మోసం చేసినారన్న సమాచారం మేరకు మెట్ పల్లి కి చెందిన దొంతుల వెంకటేశ్వర్ రావు పిర్యాదు చేయగా అట్టి పిర్యాదు మేరకు ఏడుగురు వ్యక్తులపై అనగా 1) చెట్లపల్లి నరేందర్ గౌడ్ 2) గంగుల వివేక్, 3) వేముల కిషన్, 4) దొంతుల సుధాకర్, 5) వేముగంటి భూమేశ్వర్, 6) నీల రాజు, 7) వేముల అశోక్ అను వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించనైనదని ఎస్సై పి. కిరణ్ కుమార్ అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

ప్రజా స్వేచ్ఛ వలిగొండ ( ప్రతినిధి)

రాష్ట్రంలో బీజేపీ బలంగా ఉందని,వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కోసం సన్నాహక కార్యశాల నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలో చర్చించడమే ప్రధాన ఎజెండాగా కార్యశాల నిర్వహించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యాలు, హామీలు అమలు చేయక



పోవడంపై ఇంటింటి ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని ప్రజలకు తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి రాచకొండ కృష్ణ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలిమినేటి వెంకటేశం కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్ బందారపు రాములు పాక పుల్లయ్య మంద నరసింహ మాజీ అధ్యక్షులు రామనర్సు మాజీ ఉపసర్పంచ్ మైసూర్ల మత్స్యగిరి మండల ఉపాధ్యక్షులు గంగాధరి దయాకర్ మందుల నాగరాజు మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్ మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం యువ మోర్చా జిల్లా కార్యదర్శి అమరేందర్ బుంగమట్ల మహేష్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పల్లెర్ల నరసింహ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రు ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పాతకోట నరేష్ పెద్ద కిట్టు వెంకటేశం జంగయ్య మహేష్ కుమార్ స్వామి లాలయ్య రమేష్ దానయ్య వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్త గా ఉండాలి.
-ఆశ,అత్యాశలె, సైబర్ నేరగాళ్ల ఆయుధాలు.
-జె.నరేష్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఘనపూర్

వనపర్తి ప్రజా స్వేచ్ఛ

ఘనపూర్ మండలం, సోలిపురం గ్రామంలో, సోమవారం రోజు కూరగాయల సంత(మార్కెట్) లో, ఏర్పాటు చేసిన, ప్రజలకు సైబర్ నేరాల పై ఖిల్లా ఘనపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జె.నరేష్ ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, కొత్త వ్యక్తులకు ఎట్టి పరిస్థితిలో ఫోన్లు ఇవ్వరాదని, ఫోన్ ద్వారా ఇతరులకు అకౌంట్ కు సంబంధించిన ఓటీపీలు అసలు చెప్పకూడదని ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో సెల్ ఫోన్లు, డబ్బులు,



దొంగతనానికి, గురయ్యే అవకాశం ఉందని ప్రజలు వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని చెప్పారు. అనుకోని సందర్భాల్లో కొత్త వ్యక్తులకు అకౌంట్ నెంబర్, ఓటీపీలు చెప్పడం వల్ల మీ యొక్క బ్యాంక్ అకౌంట్లో గుర్తుతెలియని సైబర్ నేరగాళ్లు డబ్బు దొంగిలించే అవకాశం ఉందని వీటి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు. ప్రతి మనిషి ఉదయం లేచిన నుండి, రాత్రి పడుకునే వరకు ప్రతి ఒక్కరికి రోడ్డుతో పని లేనిదే జీవనం లేదు. మైనర్ పిల్లలకి ఎట్టి పరిస్థితుల్లో ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, మైనర్ పిల్లలు వాహనాలు డ్రైవ్ చేసుకుంటూ పోలీసులకు పట్టుబడినట్లైతే, వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఒకరి నిర్లక్ష్యం మరొకరికి శాపంగా మారకూడదని, డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించండి. టూవీలర్ డ్రైవ్ చేసేటప్పుడు తలకి హెల్మెంట్ పెట్టుకోండి. ఫోర్ వీలర్ అయితే సీట్ బెల్ట్ తప్పక పెట్టుకోవాలని సూచించారు. ప్రజలకు అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ :100 కు, సమాచారం ఇవ్వాలని, లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఘనపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జె.నరేష్ సూచించారు.

# రేపు పటాన్చెరులో నూతన రేషన్ కార్డుల పంపిణీ

-జిల్లా అధికారులు, రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్
-అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం
-ఉచిత రేషన్ బియ్యాన్ని దుర్వినియోగం చేయద్దు
-ప్రజలకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన

పటాన్ చేరు ప్రజా స్వేచ్ఛ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పటాన్చెరు నియోజకవర్గంలో ఈనెల 29వ తేదీన పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు సోమవారం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ అంశంపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వరూప, ఆయా మండలాల తహసిల్దారులు,



రేషన్ డీలర్ల ప్రతినిధులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్పూర్, పటాన్చెరు, రామచంద్రపురం రెవెన్యూ మండలాల పరిధిలో నూతన రేషన్ కార్డుల కోసం 9414 దరఖాస్తులు రాగా.. అర్హులైన 2096 దరఖాస్తులు ఆమోదించినట్లు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా 74,214 రేషన్ కార్డులు వినియోగంలో ఉన్నాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. అర్హులైన ప్రతి ఒక్కరూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించారు. నూతన రేషన్ కార్డులు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు సమావేశానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులందరూ హాజరయ్యేలా ఆయా మండలాల తహసిల్దార్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, ఆయా మండలాల తహసిల్దార్లు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో భాగంగా, గాంధీభవన్ లో ప్రజా సమస్యల పై ముఖాముఖి

## జిఎంఆర్ ఎమ్మెల్యే దేవరకద్ర

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

గాంధీ భవన్ లో ప్రజాప్రతినిధుల ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొన్నా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు సమస్యల మీద ప్రజలు నుండి ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారులకు చేరవేసి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బ్రహ్మాండంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపట్టాం. నా నియోజకవర్గం దేవరకద్రలో మొదటి విడతల 3625 ఇండ్లను మంజూరు చేసాం, 2100 ఇండ్ల బేస్మెంట్లు పూర్తయ్యాయి, లబ్దిదారులు సంతోషంగా ఇండ్లు కట్టుకుంటున్నారు. గత పదేళ్ల పాలనలో ప్రజలకు బిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే - కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో కొత్తగా 5 లక్షల ,60,000 వేల కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం. 26 లక్షల మంది పేర్లను




కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నాం.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తారు.స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుంది.గత నిరంకుశ ప్రభుత్వాన్ని పడగొట్టి, ప్రజాపాలనా తీసుకొచ్చిన ఘనత సీఎం.రేవంత్ రెడ్డి గారిది. రేవంత్ రెడ్డి పేరు ఎత్తనిదే పూట గడవదన్నట్టు బూతులు, అబద్ధాలతో బావ, బామ్మర్దులు రెచ్చిపోతున్నారు.విధ్వంసం చేస్తే,అర్థి గురుకుల పాఠశాలలో మంచి భోజనం పెడుతున్నం. గురుకులాల్లో ఏమీ జరగనప్పటికీ కావాలనే ప్రభుత్వంపై బురదజల్లే ఉద్దేశంతో హరీష్ రావు నాగర్ కర్నూల్ కు పోయి డ్రామాలు ఆడుతున్నాడు.ఆగమేఘాల మీద హరీష్ రావు నాగర్ కర్నూల్ గురుకుల పాఠశాలకు వచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పాపాన పోలే - గురుకుల విద్యార్థుల గురించి మాట్లాడే హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదు.
గత మీ పాలనాలో 20 వేల ప్రభుత్వ స్కూళ్ళు మూతపడింది వాస్తవం కాదా హరీశ్ రావు..?? గతంలో ఇంటర్ విద్యార్థులు చనిపోతే..కనీసం పరామర్శించారా...??లోకల్ బాడిలో భారీ మెజార్టీతో గెలవబోతున్నాం.మీ పాలన ఖతం అయింది.ఈ కార్యక్రమంలో మధునాపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్.పల్లెపాగు ప్రశాంత్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి.కృష్ణారెడ్డి పాలుగోన్నారు.

# ప్రత్యేక రైలులో ఢిల్లీకి!

-ఎమ్మెల్యేలు, బీసీ సంఘాల నాయకులు అందులోనే ప్రయాణం
-వీలైతే.. పలువురు మంత్రులు కూడా అదే రైలులో..
-రాష్ట్రపతితో భేటీ తర్వాత పార్టీ అధిష్ఠానంతో చర్చించే అవకాశం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



**హైదరాబాద్, -ప్రజా స్వేచ్ఛ**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఢిల్లీ వేదికగా కేంద్రంపై ఒత్తిడి చేయాలని నిర్ణయించింది. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలోనే ఉండి కేంద్రంతో సంప్రదింపులు జరపాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆగస్టు 6న జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేయాలని తీర్మానించింది. ఇందుకు ప్రత్యేక రైలులో ఢిల్లీ వెళ్లనున్నారు. ఎమ్మెల్యేలు, బీసీ సంఘాల నాయకులంతా ఆ ప్రత్యేక రైలులోనే వెళ్లే వి?ధంగా ఏర్పాట్లు చేయనున్నారు. వీలైతే మంత్రులు కూడా దానిలోనే వెళ్లనున్నట్టు తెలిసింది. క్యాబినెట్ సహా నాయకులంతా మూడు రోజులపాటు ఢిల్లీలోనే వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్న నేపథ్యంలో అక్కడ ఏర్పాట్ల పర్యవేక్షణకు బీసీ మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు రెండ్రోజుల ముందుగానే హస్తినకు వెళ్లనున్నారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని సర్కారు భావిస్తోంది. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని నిర్ణయించింది. అలాగే, రాష్ట్రపతిని కలిసిన తర్వాత అదే రోజు పార్టీ అధిష్ఠానంతో కీలకంగా చర్చించనున్నారని తెలిసింది. అధిష్ఠానం సూచనల మేరకు రిజర్వేషన్ల అంశంపై ముందుకెళ్లనున్నట్టు సమాచారం.

# పటాన్చెరులో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

○ ఒక కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం



**సంగారెడ్డి,-ప్రజా స్వేచ్ఛ**
పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఎస్సీ కాలనీలో రూ. 1.30 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కమ్యూనిటీ హాల్ ద్వారా స్థానిక ఎస్సీ వర్గాలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అనుకూల వేదిక లభించనుందని ప్రజాప్రతినిధులు తెలిపారు.

# షాపూర్ నగర్‌లో లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కూన శ్రీశైలం గౌడ్



**షాపూర్ నగర్, -ప్రజా స్వేచ్ఛ**
షాపూర్ నగర్ వేదికగా జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సుదీర్ఘకాలం గుర్తుంచుకునేలా సాగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల ప్రజలకు వైద్య అవసరాలకు ఆర్థిక సహాయం అందించే ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నేతృత్వం వహించారు. అనారోగ్య పరిస్థితులతో బాధపడుతున్న జి. నర్సయ్య, జరిపేటి బ్రమేశ్వర్, వీర్ల సువర్ణ, జాలిం పవన్, యండి బషీరుద్దీన్, నక్క సురేష్ బాబు, కరల కాంత, నగల నాగమణి, జయలక్ష్మి, సంపంగి బాలమణి, టేకులపల్లి అశోక్ గౌడ్ లకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 5 లక్షల చెక్కులను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, "సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసా. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తోంది," అని కొనియాడారు. అలాగే ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజానర్సింహా చొరవతో పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి రావడం విశేషం అని వివరించారు.




కరీంనగర్ నగరంలో వర్షం వల్ల రోడ్లపై నీరు నిలుస్తున్న ప్రాంతాలను పరిశీలించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్

# ప్రజావాణిలో బీజేపీ నాయకుల ఫిర్యాదు

అక్రమ నిర్మాణాలపై తీవ్ర ఆందోళన



**మేడ్చల్,-ప్రజా స్వేచ్ఛ**
:మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జూలై 28న జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ బీజేపీ నాయకులు గాగిల్లాపూర్, డి. పోచంపల్లిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులను పలుకరించారు. ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు కేటాయించిన భూమిని ఆక్రమించారంటూ జిల్లా ఇంచార్జి అధ్యక్షుడు డా. ఎస్. మల్లారెడ్డి స్వయంగా పరిశీలించారు. గతంలో కూల్చిన నిర్మాణాలు మళ్లీ కొనసాగుతున్నాయని స్థానిక బీజేపీ నాయకులు ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. మస్జీద్, మధర్సాల పేరుతో భూములు ఆక్రమించి విక్రయిస్తున్నారని ఆరోపించారు. అవసరాల కోసం వదిలిన స్థలాలు సైతం ఇలానే ఆక్రమణకు గురవుతున్నాయని గుర్తించారు. ఈ కార్యక్రమంలో పీసరి కృష్ణారెడ్డి, దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, ఎన్. రోజా, కొమ్ము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జైపాల్ రెడ్డి 6వ వర్ధంతి




**ఆమనగల్, జూలై 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత ఎస్. జైపాల్ రెడ్డి 6వ వర్ధంతిని పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ చైర్మన్ గీత నర్సింహా తదితరులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి సేవలను కొనియాడుతూ, ఆయన ప్రజాసేవా తపనను గుర్తు చేశారు. కార్యక్రమంలో యాట నరసింహ, తెల్గమల్ల జగన్, వస్పుల మానయ్య, ఖలీల్, మల్లయ్య, దశరథం, కృష్ణ నాయక్, హలీం, శ్రీకాంత్, ఖాదర్, మైసయ్య, శీను నాయక్, శేఖర్ గౌడ్, మహేష్, విజయ్, ఫరీద్, సురేష్, నర్సింహా, రాందాస్, కిషన్ నాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో 2.06 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం


○ ఇందిరమ్మ ఇండ్ల కలను సాకారం చేస్తున్నాం
○ ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి, -ప్రజా స్వేచ్ఛ**
ఓదెల మండలం గుంపుల, గూడెం, ఇందుర్తి గ్రామాల్లో 2.06 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఇందుర్తి గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించిన అనంతరం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేసి, ఇంటి నిర్మాణాలకు ముగ్గు పోసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రజల అభినందనలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, 3500 ఇండ్లు ఇప్పటికే మంజూరు చేశామని, అదనంగా మరో 1000 ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లను మొదటి విడతలో మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ, 500 బోనస్, 12,000 పెట్టుబడి సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి పెంపు, 500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలవుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

# రేకుర్తి ఆలయ సందర్శించిన గంగుల కమలాకర్

○ 9వ షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్ డిమాండ్



**కరీంనగర్, -ప్రజా స్వేచ్ఛ**
రేకుర్తి శ్రీలక్ష్మీనర్సింహాస్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి నిధులు సమకూర్చి యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. బీసీలకు 9వ షెడ్యూల్‌లో 42% రిజర్వేషన్ పొందుపరచాలని రేవంత్‌రెడ్డికి డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ప్రజలు గుర్తించారని, బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ సిద్ధంగా ఉండాలి


అభ్యర్థుల గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేయండి - గంగాడి కృష్ణారెడ్డి



**కొత్తపల్లి రూరల్, -ప్రజా స్వేచ్ఛ**
కొత్తపల్లి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ సిద్ధంగా ఉండాలని, నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో కార్యాచరణ చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి, మోడీ ప్రభుత్వ విజయాలను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కుంట తిరుపతి, శక్తి కేంద్ర ఇన్‌చార్జులు కడార్ల రతన్ కుమార్, వేముల అనిల్ కుమార్, కోమటిరెడ్డి అంజన్ కుమార్, సోమినేని కర్ణాకర్, గుడిసెల రంజిత్ కుమార్, పోర్తి అనిల్ కుమార్, బోనాల నరేష్, కడారి శ్రీనివాస్, బోయిని మహేందర్, కట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## సూచీలకు భారీ నష్టాలు.. 570 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్..




విదేశీ మదుపర్లు అమ్మకాలకు పాల్పడుతుండడం, అంతర్జాతీయ మార్కెట్ల నష్టాలు దేశీయ సూచీలపై తీవ్ర ప్రభావం చూపించాయి. గత శుక్రవారం విదేశీ మదుపర్లు 1976 కోట్ల రూపాయల విలువైన షేర్లను విక్రయించడం నెగిటివ్‌గా మారింది. అమెరికా–భారత్ ట్రేడ్ డీల్ ఆలస్యం అవుతుండడం కూడా మదుపర్లను కలవరపెడుతోంది. అలాగే పలు కంపెనీలు వెలువరిస్తున్న త్రైమాసిక ఫలితాల నిరాశజనకంగా ఉండడంతో సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి.గత శుక్రవారం ముగింపు (81, 463)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం నష్టాలతో మొదలైన సెన్సెక్స్ ఉదయం కాసేపు లాభనష్టాలతో దోబూచులాడింది. అయితే మధ్యాహ్నం తర్వాత మదుపర్లు అమ్మకాలకు దిగడంతో సెన్సెక్స్ కోలుకోలేదు. చివరకు సెన్సెక్స్ 572 పాయింట్ల నష్టంతో 80, 891 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే నడిచింది. చివరకు 156 పాయింట్ల నష్టంతో 24, 680 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో లారస్ ల్యాబ్స్, ఎంఫసిస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, శ్రీరామ్ ఫైనాన్స్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు లాభాలు ఆర్జించాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, లోథా డెవలపర్స్, ఎస్బీఐ కార్డ్, సీడీఎస్ఎల్, గోద్రేజ్ ప్రాపర్టీస్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 490 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 444 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.67గా ఉంది.

## తగ్గుతున్న బంగారం ధరలు.. హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..



బంగారం ధరలు తగ్గుతున్నప్పటికీ ఇంకా అల్ టైమ్ రికార్డులోనే ఉంది. ఎందుకంటే తులం బంగారాన్ని కొనుగోలు చేయాలంటే లక్ష రూపాయల వరకు ఉంది. ప్రస్తుతం స్వల్పంగా తగ్గినప్పటికీ ధర భారీగానే ఉంది. తాజాగా జూలై 28వ తేదీన దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,920 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,590 రూపాయల వద్ద ఉంది. ఇక వెండి విషయానికొస్తే ఇది కూడా స్వల్పంగా తగ్గింది. కిలో వెండి ధర లక్షా 15,900 రూపాయల వద్ద ఉంది. కొన్ని ప్రాంతాల్లో లక్షా 25,900 వద్ద కొనసాగుతోంది.

చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,920 రూపాయలు, 22 క్యారెట్ల ధర 91,590 రూపాయల వద్ద ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,007 రూపాయలు, 22 క్యారెట్ల ధర 91,740 రూపాయల వద్ద ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,920 రూపాయలు, 22 క్యారెట్ల ధర 91,590 రూపాయల వద్ద ఉంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,920 రూపాయలు, 22 క్యారెట్ల ధర 91,590 రూపాయల వద్ద ఉంది.

విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,920 రూపాయలు, 22 క్యారెట్ల ధర 91,590 రూపాయల వద్ద ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,920 రూపాయలు, 22 క్యారెట్ల ధర 91,590 రూపాయల వద్ద ఉంది.

## కేవలం రూ. 40 వేలతో ఎలక్ట్రిక్ కారు మీ సొంతం.. 315 కిమీ మైలేజ్.. ఎలాగంటారా.?




దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల డిమాండ్ గణనీయంగా పెరిగిపోయింది. కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించడంలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రభుత్వాలు సైతం ప్రత్యేక రాయితీలు అందిస్తున్నాయ్. దీంతో పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి ట్రెండ్ కాస్తా ఎలక్ట్రిక్, CNG వాహనాల వైపునకు మారింది. దానికి తగ్గట్టుగానే ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ ప్రత్యేకమైన ఫీచర్లతో పూర్తిస్థాయి ఈవీ వాహనాలను మార్కెట్‌లోకి విడుదల చేసింది. అందులో ఒకటి టాటా పంచ్ ఈవీ. ఈ కారు ప్రారంభ మోడల్ ఆన్–రోడ్ ధర రూ. 10.45 లక్షలు ఉండగా.. దీన్ని మీరు కేవలం రూ. 40 వేల డౌన్ పేమెంట్‌తో సొంతం చేసుకోవచ్చు. మిగతాది ప్రతీ నెలా రూ. 25 వేల వరకు ఈఎంఐ కింద కట్టుకోవచ్చు. అయితే ఈ మొత్తం వివిధ రాష్ట్రాలు, ఫైనాన్స్‌లపై ఆధారపడి ఉంటుంది. అలాగే లోన్‌కి మీ క్రెడిట్ స్కోర్ కూడా కీలకం అవుతుంది. ఇక ఈ కారు ఫీచర్ల విషయానికొస్తే.. ఇందులో 25 kWh లిథియం అయాన్ బ్యాటరీ ప్యాక్ ఉండగా.. దీన్ని ఒకసారి ఛార్జ్ చేస్తే ఏకంగా 315 కి.మీ వరకు మైలేజ్ ఇస్తుంది. అలాగే ఈ కారు 100 కి.మీ వేగాన్ని కేవలం 9.5 సెకన్లలో అందుకుంటుంది. అలాగే గరిష్ఠంగా గంటకు 140 కి.మీ వేగంతో వెళ్తుంది. అలాగే ఈ కారు బ్యాటరీని చాలా సులభంగా చార్జ్ చేయవచ్చు. ఈ ఎస్‌యూవీలో 366 లీటర్ల బూట్ స్పేస్ ఉంది. అలాగే పవర్ స్టీరింగ్, యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, డ్రైవర్ ఎయిర్ బ్యాగ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పాసింజర్ ఎయిర్ బ్యాగ్ వంటి సెక్యూరిటీ ఫీచర్లు ఈ టాటా పంచ్ SUV లో ఉన్నాయి. అటు ఈ కారుకు అలాయ్ వీల్స్ అమర్చారు.

## 2980 బంతులు వేసిన బుమ్రా.. క్లారిటీ ఇవ్వని గంభీర్.. 5టెస్ట్ ఆడతాడా ?




మాంచెస్టర్ టెస్ట్ ముగిసింది. భారత్, ఇంగ్లాండ్ మధ్య నాలుగో టెస్ట్ డ్రాగా ముగిసింది. ఇప్పుడు మరో ప్రశ్న తెరమీదకు వచ్చింది. అదే జస్‌ప్రీత్ బుమ్రా ఐదవ టెస్ట్ ఆడతాడా? లేదా ? జస్‌ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్ పర్యటనలో కేవలం 3 టెస్టులు మాత్రమే ఆడతాడని గతంలో వార్తలు వచ్చాయి. బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్ట్ నుంచి అతనికి విశ్రాంతి ఇవ్వడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. అయితే, ఆ తర్వాత జట్టు అవసరాలను బట్టి లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్ట్‌లో, మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో కూడా అతను ఆడాడు. టీమిండియాకు ఐదవ టెస్ట్ కూడా చాలా కీలకం కానుంది. అయితే, బుమ్రా ఈ మ్యాచ్‌లో ఆడకపోతే, అతను ఇంగ్లాండ్ పర్యటనలో 3 కాకుండా 4 టెస్టులు ఆడినట్లు అవుతుంది. ఈ కారణంగానే మాంచెస్టర్ టెస్ట్ తర్వాత బుమ్రా విశ్రాంతిపై ప్రెస్ కాన్ఫరెన్స్‌లో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశ్నలు ఎదురయ్యాయి. గౌతమ్ గంభీర్ కూడా బుమ్రా విశ్రాంతిపై అడిగిన ప్రశ్నకు తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు. ఓవల్ టెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్ నుంచి బుమ్రా తప్పుకుంటాడని స్పష్టం చేయలేదు. ఆ ప్రశ్నను గంభీర్ దాటేశాడు. మరి టీమిండియా హెడ్ కోచ్ తన స్టార్ పేసర్‌పై మాట్లాడుతూ.. బుమ్రా విశ్రాంతిపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు. ఆ విషయంపై లీడ్స్ చేరుకున్న తర్వాతనే ఓ నిర్ణయానికి వస్తామన్నారు. అంటే, బుమ్రా ఐదవ టెస్ట్ ఆడతాడా లేదా అనే విషయంపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. అయితే, బుమ్రాకు ఎందుకు విశ్రాంతి కావాలి అనే ప్రశ్న కొందరిలో ఉంది. అతని వర్క్‌లోడ్ అంత ఎక్కువగా ఉందా? 2024 నుండి ఇప్పటివరకు చూస్తే, టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక ఓవర్లు వేసింది బుమ్రానే. అతను ఇప్పటివరకు టెస్ట్ క్రికెట్‌లో 496.4 ఓవర్లు వేశాడు. అంటే, 2980 బంతులు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రస్తుత టెస్ట్ సిరీస్ గురించి మాట్లాడితే.. జస్‌ప్రీత్ బుమ్రా ఒక మ్యాచ్ ఆడకపోయినా, ఈ సిరీస్‌లో 119.4 ఓవర్లు అంటే 718 బంతులు వేశాడు. భారత బౌలర్లలో మొహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజాల తర్వాత అత్యధిక ఓవర్లు వేసిన బౌలర్ రవీంద్ర జడేజా కాదు, బుమ్రానే (మూడో స్థానంలో).

## భారత 88వ గ్రాండ్‌మాస్టర్‌గా దివ్య.. ప్రశంసించిన చెస్ దిగ్గజం



భారత చెస్ సంచలనం దివ్య దేశ్‌ముఖ్ రికార్డు సృష్టించింది. రెండు రోజులుగా ఉత్కంఠ రేపుతున్న ఫిడే మహిళల వరల్డ్ కప్ లో ఛాంపియన్‌గా అవతరించింది. రెండుసార్లు వరల్డ్ విన్నర్ కోనేరు హంపిని ఓడించి విజేతగా నిలిచిందీ యవకెరటం. భారత 88వ గ్రాండ్‌మాస్టర్‌గా హోదాను సొంతం చేసుకుంది దివ్య. అంతేకాదు వచ్చే ఏడాది టోర్నీకి అర్హత కూడా సాధించింది. జార్జియా వేదికగా జరిగిన ఫిడే మహిళల వరల్డ్ కప్ ఫైనల్లో హంపి, దివ్య హోరాహోరీగా తలపడ్డారు. తనకంటే సీనియర్ అయిన తెలుగు తేజానికి 19 ఏళ్ల దివ్య గట్టి పోటీనిచ్చింది. ఈ మెగా టోర్నీ ఫైనల్లో తొలి రెండు మ్యాచ్‌లను డ్రాగా ముగించారిద్దరూ. దాంతో, టై బ్రేకర్ అనివార్యమైంది. ఈ రౌండ్‌లో వ్యూహాత్మక ఆటతో హంపిని మట్టికరిపించి టైటిల్ ఎగరేసుకుపోయింది దివ్య. ట్రోఫీతో పాటు రూ.43 లక్షల నగదు బహుమతి గెలుచుకుంది మహారాష్ట్ర ప్లేయర్. రన్నరప్ హంపి రూ.26 లక్షలు అందుకుంది. 'భారత చెస్‌లో ఇది చరిత్రాత్మకమైన రోజు. మన దేశం నుంచి మరొక గ్రాండ్‌మాస్టర్ పుట్టుకొచ్చింది. ఫిడే మహిళల వరల్డ్ కప్‌లో విజయం దివ్య ఆత్మవిశ్వాసాన్ని రెండింతలు చేయనుంది. ఈ అద్భుత క్షణాలను ఆమెకు జీవితాంతం గుర్తుంటాయి. ఈ విక్టరీ దివ్యను భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించేందుకు దోహదపడుతుంది' అని ఐదుసార్లు ఛాంపియన్ ఆనంద్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# స్పోర్ట్స్

## ఇంగ్లండ్ స్క్వాడ్‌లో కొత్త పేస్ అస్త్రం.. బెంచ్ మీద ఉండేది వీళ్లేనా..?




మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రఫోర్డు మైదానంలో భారత మిడిలార్డర్ అసమాన పోరాటంతో సిరీస్ పట్టేసే అవకాశం చేజార్చుకుంది స్టోక్స్ బృందం. ఊహించని డ్రాతో షాక్‌కు గురైన ఇంగ్లండ్ వ్యూహం మార్చాలనుకుంటోంది. అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో ఆఖరిదైన ఐదో టెస్టు కోసం ఆతిథ్య జట్టు ఆరో పేసర్‌ను తీసుకుంది. బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా ఉపయోగపడే జేమీ ఓవర్టన్ (Jamie Overton)ను స్క్వాడ్‌లోకి చేర్చుకుంది. ఇప్పటికే ఇంగ్లండ్ పేస్ దళంలోని అట్కిన్సన్, జోష టంగ్ బెంచ్ మీద ఉండగా.. ఓవల్ మ్యాచ్‌లో ఎవరిని పక్కన పెడతారనేది తెలియాల్సి ఉంది. బ్యాటుతో కీలక రన్స్ చేసే కార్సేను తప్పించే సాహసం ఇంగ్లండ్ చేయకపోవచ్చు. మూడేళ్ల తర్వాత పునరాగమనం చేసిన ఆర్చర్, మోకాలి గాయం నుంచికోలుకుని అద్భుతంగా రాణిస్తున్న వోక్స్ తుది జట్టులో ఉండే అవకాశముంది. బౌలింగ్ పిచ్ అయితే.. నలుగురు పేసర్లతో ఆడితే ఓవర్టన్‌కు అవకాశం దక్కే వీలుంది. ఎందుకంటే స్టోక్స్ ఐదో రోజు ఇబ్బంది పడుతూనే బౌలింగ్ చేశాడు. కాబట్టి ఓవల్‌లో ఓవర్టన్ తుది జట్టులో ఉండడం ఖాయమనిపిస్తోంది.

ఇంగ్లండ్ స్క్వాడ్ : జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, బెన్ స్టోక్స్(కెప్టెన్), హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్(వికెట్ కీపర్), జోష్ టంగ్ క్రిస్ వోక్స్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, బ్రైడన్ కార్సే, లియామ్ డాసన్, జేమీ ఓవర్టన్.

**ఆ నలుగురు.. ఐదు సెషన్లు**

తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాను 358కే ఆలౌట్ చేసిన ఇంగ్లండ్.. అనంతరం 311 పరుగుల ఆధిక్యం సాధించింది. ఇక మ్యాచ్ మనదే అని ఉత్సాహంతో గిల్ సేనను ఆలౌట్ చేయాలనుకున్న ఇంగ్లండ్ బౌలర్ల ఎత్తులు ఫలించలేదు. నలుగురంటే నలుగురే ఐదు సెషన్లు క్రీజలో నిలిచి స్టోక్స్ సేనుకు ముచ్చెమటలు పట్టించి చిరస్మరణీయ డ్రాతో జట్టును గట్టెక్కించారు.




# పెద్ది సినిమా నుండి అదిరిపోయే అప్‌డేట్..

## ఫ్యాన్స్ ఆనందానికి అవధులు ఉండవు..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్నతాజా చిత్రం 'పెద్ది' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆర్ఆర్ఆర్ తర్వాత 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చరణ్ ఈ చిత్రంతో నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఫెయిల్యూర్‌ను మరిచిపోయేలా, ఓ మాస్ ఎమోషనల్ డ్రామాతో వస్తున్నాడు చరణ్. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కోసం మరో డెప్త్ ఉన్న క్యారెక్టర్ డిజైన్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు పెద్ది సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా సాగనుందని సమాచారం.చరణ్ ఇందులో 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు టాక్. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ గెటప్ కూడా మరీ డిఫరెంట్‌గా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల రామ్ చరణ్ న్యూ బల్కీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను ఆగస్టు 25, 2025, వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. గ్లింప్స్ మూవీపై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లగా, ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న సాంగ్స్ అభిమానులకి పూనకాలు తెప్పించడం గ్యారెంటీ అంటున్నారు.'పెద్ది' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సినిమా స్కేల్, టెక్నికల్ టీమ్, నటీనటుల ఎంపిక అన్నీ చూస్తే ఇది రామ్ చరణ్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోతుందని అభిమానులు నమ్ముతున్నారు.జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఇటీవల రామ్ చరణ్ జిమ్ లుక్ ఒకటి వైరల్ కాగా, అది చూసిన ఫ్యాన్స్ పిచ్చెక్కిపోయారు. అచ్చం హాలీవుడ్ హీరోలా ఉన్నాడంటూ కామెంట్స్ చేశారు.

# బ్లాక్ డ్రస్‌లో మైండ్ బ్లాక్ చేస్తున్న సలార్ బ్యూటీ..

## శ్రుతిహాసన్ క్రేజీ పిక్స్



అందాల భామ శ్రుతీహాసన్ ఆచితూచి సినిమాలు చేస్తుంది. రీసెంట్ డేస్ లో వరుసగా పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తూ హిట్స్ అందుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. కెరీర్ బిగినింగ్ లో సక్సెస్ కోసం ఎంతగానో ఎదురుచూసిన శ్రుతిహాసన్ ఆతర్వాత వరుసగా విజయాలను అందుకుంది. తక్కువ సమయంలోనే ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్ గా మారిపోయింది.స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కు అందుకుంటూ దూసుకుపోతుంది. తెలుగు తమిళ్ సినిమాల్లో హీరోయిన్ గా రాణిస్తుంది శ్రుతిహాసన్. మొన్నామధ్య హిందీలోనూ ట్రై చేసింది.. కానీ అక్కడ లక్ కలిసి రాలేదు. దాంతో ఇప్పుడు తెలుగు. తమిళ్ సినిమాల పైనే ఎక్కువ దృష్టిపెడుతుంది ఈ చిన్నది. ఇటీవలే ప్రభాస్ హీరోగా నటించిన సలార్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఇప్పుడు సలార్ 2లో నటిస్తుంది. శ్రుతి కేవలం నటిగానే కాదు సింగర్ గాను తన ప్రతిభ చాటుకుంటుంది. ప్రైవేట్ ఆల్బమ్స్ చేస్తూనే ఛాన్స్ దొరికినప్పుడల్లా సినిమాల్లోనూ పాడుతుంది. మొన్నామధ్య నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలోనూ ఓ పాట పాడింది శ్రుతి. రీసెంట్ గా కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమాలోనూ ఓ పాటను ఆలపించింది. ప్రస్తుతం సలార్ 2లో నటిస్తుంది ఈ అందాల భామ. అలాగే తమిళ్ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తుంది. సినిమాలతో బిజీగా ఉంటూనే సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది ఈ వయ్యారి భామ. ఈ చిన్నది క్రేజీ ఫోటోలను పంచుకుంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా శృతి షేర్ చేసిన ఫోటోలు అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. బ్లాక్ కలర్ డ్రస్ లో అదిరిపోయే ఫోటోలను పంచుకుంది ఈ వయ్యారి భామ. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి.

# అనసూయ కామెంట్స్ వైరల్

## 30 లక్షలమందిని బ్లాక్ చేశా..



అనసూయ భరద్వాజ్.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ పేరు తెలియని ప్రేక్షకులు ఉండరు. బుల్లితెర నుంచి వెండి తెర వరకు తన అందంతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది ఈ చిన్నది. న్యూస్ రీడర్ గా కెరీర్ ప్రాంరంభించి ఆతర్వాత యాంకర్‌గా మారింది ఈ అమ్మడు. యాంకర్‌గా ఎన్నో టీవీషోలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రముఖ టీవీ షో జబర్దస్త్ ద్వారా అనసూయ బాగా పాపులర్ అయ్యింది. ఆ తర్వాత సినిమాల్లో నటిస్తూ మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఇక సినిమాల్లో నటిస్తూ అలరిస్తుంది. సుకుమార్, రామ్ చరణ్ కాంబినేషన్ లో వచ్చిన రంగస్థలం సినిమాతో మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాల్లో అవకాశాలు అందుకుంది. ఇక ఇప్పుడు టీవీ షోలతో పాటు సినిమాల్లోనూ నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది.పెళ్ళై ఇద్దరు పిల్లల తల్లి అయినప్పటికీ అందంలో కుర్రహీరోయిన్స్ తో పోటీపడుతోంది ఈ ముద్దుగుమ్మ. అయితే ఈ ముద్దుగుమ్మ తన పై వచ్చిన ట్రోల్స్ కు సోషల్ మీడియాలో తనదైన స్టైల్ లో కౌంటర్లు ఇస్తుంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అనసూయ తన పై వస్తున్న ట్రోల్స్ గురించి మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. అలాగే సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్ తగ్గిపోవడానికి కూడా కారణం తెలిపింది.అనసూయ మాట్లాడుతూ.. నా గురించి అడ్డగోలుగా మాట్లాడితే వెంటనే నేను సోషల్ మీడియాలో బ్లాక్ చేస్తా అని తెలిపింది. నన్ను టార్గెట్ చేసే వారిని, నా పై నెగిటివ్ కామెంట్స్ చేసేవారిని నేను దాదాపు 3 మిలియన్ మందిని బ్లాక్ చేశా అని తెలిపింది. చాలా మందికి నేను స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చాను.. ఇక నేను భరించలేకపోయాను.. నా లైఫ్ లోనే కాదు, ఈ ప్రపంచంలోనే నువ్వు లేవు, ఇకమీదట కూడా కనిపించవు అని చాలా మందిని బ్లాక్ చేశాను అని చెప్పుకొచ్చింది అనసూయ. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అనసూయ కామెంట్స్ పై కూడా నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. 3 మిలియన్ మందిని బ్లాక్ చేయడం ఏంటి.? నిజం చెప్తే నమ్మేలా ఉండాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.

# గ్లామర్ డోస్ పెంచేసిన నభా నటేష్..

## ఏం అందం గురూ.. చూస్తే ఫిదా అవ్వాల్సిందే



ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే క్లిక్ అయిన హీరోయిన్ నభా నటేష్. 2018లో సుధీర్ బాబు నటించిన నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి పరిచయమైంది అందాల భామ నభా నటేష్.ఈ బ్యూటీ అందానికి కుర్రాళ్ళు ఫిదాఅవుతున్నారు . అంతకు ముందు కొన్ని కన్నడ సినిమాల్లో మెరిసిందీ అందాల తార. పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైందీ అందాల తార. ఇస్మార్ట్ శంకర్ తన అందం నటనతో ఆకట్టుకుంది. ఈ సినిమాలో తన అందంతోనూ మెప్పించింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. డిస్కో రాజా, అదుగో, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో తదితర సినిమాల్లో నటా నటేష్ అభినయానికి మంచి మార్కులు పడ్డాయి. కానీ ఆ సినిమాలేమీ హిట్ కాలేదు. చేసిన సినిమాలన్నీ వరుసగా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. దాంతో ఈ అమ్మడికి అవకాశాలు తగ్గాయి. అదే సమయంలో ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు తిరిగి కోలుకొని వరుసగా సినిమాలను లైనప్ చేసింది. కానీ ఈ అమ్మడు ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం దక్కించుకోలేకపోతోంది. చివరిగా డార్లింగ్ అనే సినిమా చేసింది. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఇక సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతోంది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఫోటోలకు ఫోజులిస్తుంది. ఆఫర్స్ అందుకోవడంలో వెనకబడిన అందాలతో అభిమానులను కవ్వించడంలో మాత్రం ఈ భామ తోపే

# గ్రామీణ తెలంగాణ ప్రేమకథ



గ్రామీణ తెలంగాణ నేపథ్యంతో కూడిన వెబ్ సిరీస్ 'మోతెవరి లవ్‌స్టోరీ'. అనిల్ గీలా, వర్షిణి రెడ్డి జున్నుతుల ప్రధాన పాత్రధారులు. శివకృష్ణ బుర్రా దర్శకుడు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ తెలుగులో వచ్చే నెల 8 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నటుడు, దర్శకుడు తరుణ్‌భాస్కర్ ట్రైలర్‌ను ఆవిష్కరించి మేకర్స్‌కు శుభాకాంక్షలు అందించారు.అందరినీ ఆకట్టుకునేలా 'మోతెవరి లవ్‌స్టోరీ'ని రూపొందించామని, ఆడియన్స్‌ని నవ్వించేలా, మెప్పించేలా సిరీస్ ఉంటుందని, నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరూ ప్రాణం పెట్టి పనిచేశారని దర్శకుడు శివకృష్ణ బుర్రా తెలిపారు. ఇంకా నిర్మాత శ్రీరామ్ శ్రీకాంత్, జీ5 సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జయంత్, డీవోపీ శ్రీకాంత్ అరుపుల, హీరోహీరోయిన్లు అనిల్ గీలా, వర్షణిలతోపాటు మరో అతిథి మధుర శ్రీధర్ కూడా మాట్లాడారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492